Enter the Registered Number

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

# GS/CP/600

Series
వర్గము
**A**

# 2026

## Paper – I

## General Studies & Mental Ability

(English & Telugu Versions)

Question Booklet Sl. No.
**1009833**

Time : **150** Minutes
సమయము : **150** నిమిషములు

Max. Marks : **150**
మొత్తం మార్కులు : **150**

### నిర్దేశములు (Instructions in English – Next Page)

1. ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి, ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించబడినది. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మార్కు తగ్గించడం జరుగుతుంది.

2. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి అనువదించబడింది. సమాధాన పత్రం మదింపు **చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రం ప్రామాణికముగా తీసుకొనబడును.**

3. ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రింపబడినవో లేవో చూసుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, OMR సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను. OMR సమాధాన పత్రములో రెండు కాపీలు కలవు. వాటిని విడదీయరాదు. మొదటి కాపీలో పెట్టిన గుర్తులు రెండవ కాపీలో కూడా వస్తాయి. మొదటి కాపీ (ఒరిజినల్) మూల్యాంకనం కోసం పంపబడును మరియు రెండవ కాపీని (నకలు) అభ్యర్థి తీసుకెళ్ళవచ్చు.

4. మీ యొక్క **Registered Number** ప్రశ్న పత్రము పై భాగములో వ్రాయవలెను. మొదటి పేజీ కుడివైపు పై మూలలో ప్రశ్న పత్రము యొక్క వర్గము Ⓐ అని గాని Ⓑ అని గాని Ⓒ అని గాని Ⓓ అని గాని ముద్రించబడినది. OMR సమాధాన పత్రము ఒకటవ **(Side-1)** కుడివైపు పై భాగములో పార్ట్ C నందు ప్రశ్నపత్రము యొక్క వర్గము Ⓐ Ⓑ Ⓒ Ⓓ లు ముద్రించబడినవి. మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును, సమాధాన పత్రములోని సరియగు **వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్ది నింపవలెను. జెల్ పెన్నులు/పెన్సిల్స్ ఉపయోగించకూడదు.**

**OMR సమాధాన పత్రంలో ప్రశ్న పత్రము యొక్క వర్గమును నింపు విధానము :**

ఉదా : మీ ప్రశ్న పత్రము యొక్క వర్గము **A** అయినచో, ఈ క్రింద చూపిన విధంగా నింపవలెను.

● Ⓑ Ⓒ Ⓓ

**మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (Series), సమాధాన పత్రము ఒకటవ వైపున పార్ట్ C లో బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో రుద్దకపోయినా లేక ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వీలు లేకుండా ఉన్నా, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే మీ సమాధాన పత్రము పరిగణించబడదు (Invalidated). దీనికి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.**



SEAL

5. పర్యవేక్షకుని (Invigilator) యొక్క సంతకం, OMR సమాధాన పత్రం పై భాగములో నిర్దేశించిన స్థలములో పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకం OMR సమాధాన పత్రంలో లేకపోయినచో అది **పరిగణించబడదు**.

6. ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు సమాధానము ఎన్నుకొని, దానిని OMR సమాధాన పత్రంలో కేటాయించబడిన వృత్తములలో ఒక వృత్తమును పూర్తిగా రుద్ది నింపవలెను. ఒకదానికన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము **పరిగణించబడదు**. వృత్తమును పూర్తిగా రుద్ది నింపుటకు బ్లూ/బ్లాక్ బాల్పాయింట్ పెన్ను వాడవలెను. అనవసరపు మరకలు లేదా గుర్తులు పెట్టరాదు. OMR సమాధాన పత్రంలో ఎక్కడైనా **వైట్‌నర్/బ్లేడ్/ఎరేజర్/చాక్ పౌడర్ ఉపయోగించడం లేదా OMR సమాధాన పత్రంలో సమాధానాలను మార్చడానికి ఏవిధమైన దిద్దుబాటు చర్యలు చేసినా మొత్తం సమాధాన పత్రం పరిగణించబడదు.**

**ఉదా :** ప్రశ్న యొక్క క్రమసంఖ్య **1** కి సమాధానం **(2)** అయినప్పుడు, దానిని ఈ క్రింది విధంగా గుర్తించవలెను.

| 1 | ① | ● | ③ | ④ |
|---|---|---|---|---|

7. OMR సమాధాన పత్రమును మడవటం గాని, చింపటం గాని, గీతలు గీయటం గాని, పిన్ చేయటం గాని లేదా ఏదైనా రఫ్ వర్క్ గాని చేసినచో, మీ OMR సమాధాన పత్రం **పరిగణించబడదు**.

8. సమాధానములను ప్రశ్నపత్రము పై **గుర్తించరాదు**. దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడుతుంది.

9. రఫ్ వర్క్ ను ప్రశ్న పత్రంలోని చివరి పేజీలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.

10. కాలిక్యులేటర్లు, మ్యాథమెటికల్/లాగ్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ ఇన్‌స్ట్రుమెంట్స్ డిజిటల్ వాచీలు మొదలైన ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష హాల్‌లోకి తీసుకొని రాకూడదు. ఆ విధమైన పరికరాలను కలిగి ఉన్నట్లైతే దానిని చీటింగ్‌గా పరిగణించి, కఠినమైన చర్య తీసుకోబడును.

11. G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016 ప్రకారం, ఏ అభ్యర్థి అయినా చీటింగ్/కాపీ మొదలగునవి చేయడానికి ప్రయత్నించినట్లైతే వారు అభియోగము (పోలీసు కేసు) మరియు బహిష్కరణకు గురి అవుతారు.

12. పరీక్ష హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు (2½ గంటలు) ఉండవలెను. ఏ అభ్యర్థి గాని పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.

13. పరీక్ష హాలును వదిలి వెళ్ళునపుడు, అభ్యర్థి తన OMR సమాధాన పత్రం పైనున్న పత్రము (ఒరిజినల్) ను అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, రెండవ OMR సమాధాన పత్రంను (నకలు) తీసుకొని వెళ్ళవచ్చును. OMR సమాధాన పత్రం (Original) ను వెంట తీసుకొనివెళ్ళినచో క్రిమినల్ నేరంగా పరిగణించబడును.

## INSTRUCTIONS

1. The Question Paper contains **150** questions. Each question carries **1** mark. For each wrong answer 1/3rd mark will be deducted.
2. The Question Paper is set in English and translated into Telugu language. **The English version will be considered as the authentic version for valuation purpose.**
3. Please check the Question Paper and ensure that it contains all the questions. If you find any defect in the Question Paper or OMR Answer Sheet, please get it replaced immediately. The OMR Answer Sheet is in duplicate. Do not separate the copies. The markings on the first page will automatically come on the second copy also. The first copy (Original) will be retained for evaluation and the second copy (Duplicate) can be taken by the candidate.

4. Write your Registered Number on the top of the Question Paper. On the right hand corner of the first page, the Question Paper Series is printed as Ⓐ or Ⓑ or Ⓒ or Ⓓ. On the OMR Answer Sheet, Side-1 at the right top corner at Part C, the Question Paper Series is printed as Ⓐ Ⓑ Ⓒ Ⓓ. **Darken the appropriate circle, as per your Question Paper Series with Blue/ Black Ball point pen. Gel pens/pencils are not allowed.**

**Example to fill up the Question Paper Series on the OMR Answer Sheet**

If your Question Paper Series is **A**, please fill as shown below :

● Ⓑ Ⓒ Ⓓ

***If you have not marked the Question Paper Series on the OMR Answer Sheet, Side-1 at Part C with blue/black ball point pen, or marked in a way that it leads to discrepancy in determining the exact Question Paper Series, then your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

5. Please get the signature of the Invigilator affixed in the space provided at the top of the OMR Answer Sheet. The OMR Answer Sheet without the signature of the Invigilator will be **invalidated**.

6. Each question is followed by 4 answer choices. Of these, you have to carefully select one correct answer and mark it on the OMR Answer Sheet by completely darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue or Black Ball point pen to make thick mark to fill the circle completely. Make **no** other stains or marks. Using **Whitener/Blade/Eraser/Chalk Powder anywhere on the OMR Answer Sheet or any kind of tampering to change the answers on OMR Answer Sheet will lead to invalidation of the entire OMR Answer Sheet.**

**e.g.** : If the answer for Question No. **1** is Answer choice **(2)**, it should be marked as follows :

| | | | | |
|---|---|---|---|---|
| 1 | ① | ● | ③ | ④ |

7. Do **not** fold, tear, wrinkle, tie, staple, do any rough work or make any stray marks on the OMR Answer Sheet. Otherwise your OMR Answer Sheet will be **invalidated**.
8. Do **not** mark answer choices on the Question Paper. Violation of this will be viewed seriously.
9. Rough work may be done on the last page of the Question Paper only. It should not be done anywhere else.
10. Any type of Electronic Devices such as Calculators, Mathematical/Log Tables, Mobile Phones, Bluetooth instruments, Digital Watches etc., should not be brought into the Examination Hall. If found in possession of such devices, it will be considered as cheating and strict action taken.
11. As per G.O. Ms. No. 385, GA (Ser.A) Dept., dt: 18/10/2016, if any candidate attempts to use any means to cheat/copy etc., he/she is liable for prosecution (Police Case) and debarment.
12. Candidates should stay in the Examination Hall till expiry of Full Time i.e. 2½ Hours. No candidate shall be allowed to leave the Hall in the middle of the examination under any circumstances.
13. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet top sheet (Original) to the Invigilator and carry the bottom sheet (Duplicate) for his/her record. Carrying away Original OMR Answer Sheet will be a criminal offence.

1. To which country the Indian government has announced \$ 300 billion in loans to strengthen maritime security in the year 2024 ?

(1) Indonesia (2) Egypt (3) Vietnam (4) France

2024 వ సంవత్సరము సముద్ర భద్రతను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వము ఏ దేశానికి \$ 300 బిలియన్ల రుణాలను ప్రకటించినది ?

(1) ఇండోనేషియా (2) ఈజిప్టు (3) వియత్నాం (4) ఫ్రాన్స్

2. Which country has developed the world's first deep-sea radar capable of detecting high-flying aircraft ?

(1) USA (2) China (3) Iraq (4) Russia

అధిక ఎత్తులో ఎగురుతున్న విమానాలను గుర్తించగల మొట్ట మొదటి లోతైన సముద్ర రాడార్‌ను ఏ దేశం అభివృద్ధి చేసింది ?

(1) అమెరికా (2) చైనా (3) ఇరాక్ (4) రష్యా

3. Which nation partnered with Russia through a comprehensive strategic partnership treaty signed by President Vladimir Putin in the year 2025 ?

(1) Iran (2) Ukraine
(3) UK (4) Iraq

అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకం చేసిన సముద్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం ద్వారా 2025 లో రష్యాతో భాగస్వామ్యం కుదుర్చుకొన్న దేశం ఏది ?

(1) ఇరాన్ (2) ఉక్రెయిన్
(3) యునైటెడ్ కింగ్‌డమ్ (4) ఇరాక్

4. When did the WHO member countries adopt a new International Treaty to enhance global co-ordination and co-operation on pandemic prevention, preparedness and response ?

(1) 20th May, 2025 (2) 21st May, 2025
(3) 22nd May, 2025 (4) 20th May, 2024

మహమ్మారి నివారణ, సంసిద్ధత మరియు ప్రతిస్పందనపై ప్రపంచ సమన్వయం మరియు సహకారాన్ని పెంపొందించడానికి WHO సభ్యదేశాలు ఎప్పుడు నూతన అంతర్జాతీయ ఒప్పందాన్ని స్వీకరించాయి ?

(1) 20 మే, 2025 (2) 21 మే, 2025
(3) 22 మే, 2025 (4) 20 మే, 2024

5. Who Chaired the 17th BRICS Summit ?

(1) Cyril Rama Phosa
(2) Abdel Fattah El-Sisi
(3) Lulz Inacio Lula da Silva
(4) Prabowo Subianto

17 వ BRICS శిఖరాగ్ర సమావేశానికి ఎవరు అధ్యక్షత వహించారు ?

(1) సిరిల్ రామ ఫోసా
(2) అబ్దేల్ ఫత్తా ఎల్-సిసి
(3) లుల్జ్ ఇనాసియో లులా డా సిల్వా
(4) ప్రబోవో సుబియాంటో

6. What was the Supreme Court of India ruling on the Electoral Bond Scheme ?

(1) The scheme was uphold as constitutional
(2) The scheme was struck down as unconstitutional
(3) The scheme was modified to include more transparency measures
(4) The scheme was deferred for further reviews

ఎన్నికల బాండ్ల పథకంపై భారత సుప్రీం కోర్టు ఏ తీర్పును ఇచ్చినది ?

(1) ఈ పథకం రాజ్యాంగ బద్ధమైనదని సమర్థించింది
(2) ఈ పథకం రాజ్యాంగ వ్యతిరేకమని కొట్టివేయబడినది
(3) ఈ పథకంలో మరింత పారదర్శక చర్యలను తీసుకునేలా సవరించడం
(4) ఈ పథకంలో తదుపరి సమీక్ష కొరకు వాయిదా వేయబడినది

7. Who appoints the Chief Information Commissioner ?

(1) Chief Justice of Supreme Court of India
(2) Solicitor General of India
(3) Vice-President of India
(4) Appointed by the President of India on the recommendation of a committee constituted under the Chairmanship of the Prime Minister

ప్రధాన సమాచార కమీషనర్‌ని ఎవరు నియామకం చేస్తారు ?

(1) భారతదేశ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి
(2) భారత సొలిసిటర్ జనరల్
(3) భారతదేశపు ఉప రాష్ట్రపతి
(4) ప్రధానమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటి సిఫార్సుపై భారత రాష్ట్రపతి నియమిస్తారు

8. How many Rafale fighter jets were agreed to be purchased by India ?

(1) 26
(2) 32
(3) 36
(4) 66

భారతదేశం ఎన్ని రాఫెల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి అంగీకరించింది ?

(1) 26
(2) 32
(3) 36
(4) 66

9. Which Article of the Constitution of India empowers the Supreme Court of India to review any of its earlier judgements or orders ?

(1) Article 135 (2) Article 136 (3) Article 141 (4) Article 137

భారత రాజ్యాంగములోని ఏ అధికరణ ద్వారా భారతదేశ సుప్రీం కోర్టుకు దాని మునుపటి తీర్పులు లేదా ఆదేశాలను సమీక్షించే అధికారం ఇవ్వబడినది ?

(1) అధికరణ 135 (2) అధికరణ 136 (3) అధికరణ 141 (4) అధికరణ 137

10. When did the Andhra Pradesh Reorganisation Act, 2014 receive the President's assent ?

(1) 2nd June, 2014 (2) 1st March, 2014 (3) 2nd July, 2014 (4) 2nd January, 2014

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ఎప్పుడు రాష్ట్రపతి ఆమోదం పొందినది ?

(1) 2 జూన్, 2014 (2) 1 మార్చి, 2014 (3) 2 జులై, 2014 (4) 2 జనవరి, 2014

11. What is the primary goal of the P4 Program of Andhra Pradesh Government ?

(1) Complete eradication of poverty
(2) Family planning
(3) Developing Andhra Pradesh as IT Hub
(4) Mother and child health care

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన P4 కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి ?

(1) పేదరికాన్ని సమూలంగా నిర్మూలించడం
(2) కుటుంబ నియంత్రణ
(3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా (IT Hub) అభివృద్ధి చేయడం
(4) మాతా శిశు ఆరోగ్య సంరక్షణ

12. Which year was declared by the United Nations as the International year of Quantum Science and Technology to raise awareness and promote sustainable development ?

(1) 2025 (2) 2024 (3) 2023 (4) 2026

క్వాంటం సైన్సు మరియు టెక్నాలజీ గురించిన అవగాహన పెంపొందించి స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి ఏ సంవత్సరాన్ని యునైటెడ్ నేషన్స్ అంతర్జాతీయ క్వాంటం సైన్సు అండ్ టెక్నాలజీ సంవత్సరంగా ప్రకటించింది ?

(1) 2025 (2) 2024 (3) 2023 (4) 2026

13. In which year the two Union Territories namely Jammu and Kashmir (J.K.) and Ladakh were formed ?

(1) 2022 (2) 2019 (3) 2020 (4) 2023

ఏ సంవత్సరంలో జమ్మూకాశ్మీర్ మరియు లడఖ్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయబడ్డాయి ?

(1) 2022 (2) 2019 (3) 2020 (4) 2023

14. What is the capacity of Google's AI Data centre coming up in Vizag in Andhra Pradesh ?

(1) 3 GW (2) 2 GW (3) 1 GW (4) 1 MW

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో స్థాపించబోతున్న గూగల్ ఏఐ డేటా సెంటర్ యొక్క సామర్థ్యం.

(1) 3 GW (2) 2 GW (3) 1 GW (4) 1 MW

15. Who is the CEO of the famous computer software company Microsoft ?

(1) Sundar Pichai
(2) Santanu Narayan
(3) Satya Nadella
(4) Steve Jobs

ప్రపంచ ప్రసిద్ధి పొందిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'మైక్రోసాఫ్ట్'కు ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎవరు ?

(1) సుందర్ పిచ్చయ్
(2) శంతను నారాయణ్
(3) సత్య నాదెళ్ల
(4) స్టీవ్ జాబ్స్

16. What is the primary function of the human digestive system ?

(1) To regulate temperature
(2) To circulate blood
(3) To break down food and absorb nutrients
(4) To provide Oxygen to the body

మానవ జీర్ణవ్యవస్థ యొక్క ప్రాథమిక విధి ఏమిటి ?

(1) ఉష్ణోగ్రతను నియంత్రించడం
(2) రక్త ప్రసరణ
(3) ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడం మరియు పోషకాలను గ్రహించడం
(4) శరీరానికి ప్రాణ వాయువు (ఆక్సిజన్) అందించడం

17. Which gas is evolved when an acid reacts with a metal ?

(1) Carbon dioxide
(2) Oxygen
(3) Nitrogen
(4) Hydrogen

ఒక ఆమ్లం లోహంతో చర్య జరిపినప్పుడు ఏ వాయువు వెలువడుతుంది ?

(1) బొగ్గుపులుసు వాయువు (కార్బన్ డయాక్సైడ్)
(2) ప్రాణ వాయువు (ఆక్సిజన్)
(3) నత్రజని (నైట్రోజన్)
(4) ఉదజని (హైడ్రోజన్)

18. What is the cause of dispersion of light through a prism ?

(1) Refraction
(2) Reflection
(3) Interference
(4) Scattering

ప్రిజం ద్వారా కాంతి వ్యాప్తి చెందడానికి కారణం ఏమిటి ?

(1) వక్రీభవనం
(2) ప్రతిబింబం
(3) వ్యతికరణం
(4) పరిక్షేపణం

19. What happens when a dry litmus paper is exposed to Anhydrous hydrochloric acid vapor ?

(1) Colour changes from blue to red
(2) Colour changes red to blue
(3) No change
(4) Colour changes red to yellow

పొడి లిట్మస్ కాగితానికి అన్‌హైడ్రస్ (తడిలేని) హైడ్రోక్లోరిక్ ఆమ్ల ఆవిరి తగిలినప్పుడు ఏమి జరుగుతుంది ?

(1) రంగు నీలం నుండి ఎరుపుకు మారుతుంది
(2) రంగు ఎరుపు నుండి నీలంకు మారుతుంది
(3) రంగులో ఏ మార్పూ ఉండదు
(4) రంగు ఎరుపు నుండి పసుపుకు మారుతుంది

20. The ultra-high frequency band of radio waves in electromagnetic wave is used as

(1) Television waves
(2) Cellular phone communication
(3) Commercial FM radio
(4) Electric current

విద్యుదయస్కాంత తరంగంలో రేడియో తరంగాల అల్ట్రా హై ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ను ఇలా ఉపయోగిస్తారు.

(1) టెలివిజన్ తరంగాలు
(2) సెల్యులార్ ఫోన్ కమ్యూనికేషన్
(3) వాణిజ్య FM రేడియో
(4) విద్యుత్ ప్రవాహం

21. A spectral line is emitted when an electron

(1) jumps from lower orbit to higher orbit
(2) jumps from higher orbit to lower orbit
(3) rotates in a circular orbit
(4) rotates in an elliptical orbit

ఎలక్ట్రాన్ యొక్క ఏ స్థితిలో వర్ణపట రేఖ (స్పెక్ట్రల్ లైన్) విడుదలవుతుంది ?

(1) ఎలక్ట్రాన్ దిగువ కక్ష్య నుండి ఉన్నత కక్ష్యకు దూకినప్పుడు
(2) ఎలక్ట్రాన్ ఉన్నత కక్ష్య నుండి దిగువ కక్ష్యకు దూకినప్పుడు
(3) ఎలక్ట్రాన్ వృత్తాకార కక్ష్యలో తిరిగినప్పుడు
(4) ఎలక్ట్రాన్ దీర్ఘవృత్తాకార కక్ష్యలో తిరిగినప్పుడు

22. What type of soap is generated when soap is dissolved in ethanol and then the surplus solvent is evaporated ?

(1) Transparent soap
(2) Floating soap
(3) Shaving soap
(4) Laundry soap

సబ్బును ఇథనాల్‌లో కరిగించి, మిగిలిన ద్రావకం ఆవిరైపోయినప్పుడు ఏ రకమైన సబ్బు ఉత్పత్తి అవుతుంది ?

(1) పారదర్శక సబ్బు
(2) తేలియాడే సబ్బు
(3) షేవింగ్ సబ్బు
(4) లాండ్రీ సబ్బు

23. In terms of net primary production, which of the following ecosystems is the most productive ?

(1) Deserts
(2) Tropical rain forests
(3) Oceans
(4) Estuaries

కింది వాటిలో నికర ప్రాథమిక ఉత్పత్తి పరంగా అత్యంత ఉత్పాదకత కలిగిన పర్యావరణ వ్యవస్థ ఏది ?

(1) ఎడారులు
(2) ఉష్ణమండల వర్షారణ్యాలు
(3) మహాసముద్రాలు
(4) నదీముఖద్వారాలు

24. Electrostatic precipitator is used to remove

(1) Poisonous gases present in the smoke released from the industry
(2) Carbon dioxide present in the smoke released from the automobiles
(3) Particulate matter present in the smoke released from the industry
(4) Oxides of nitrogen present in the smoke released from the automobiles

ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్‌ను ఈ కింది వాటిల్లో వేటిని తొలగించడానికి ఉపయోగిస్తారు ?

(1) పరిశ్రమ నుండి విడుదలయ్యే పొగలో ఉండే విషవాయువులు
(2) ఆటోమొబైల్స్ నుండి విడుదలయ్యే పొగలో ఉండే కార్బన్‌డయాక్సైడ్
(3) పరిశ్రమ నుండి విడుదలయ్యే పొగలో ఉండే కణిక పదార్థం
(4) ఆటోమొబైల్స్ నుండి విడుదలయ్యే పొగలో ఉండే నైట్రోజన్ ఆక్సైడ్‌లు

25. Golden rice is a genetically modified plant where the incorporated gene is meant for the biosynthesis of

(1) Vitamin A
(2) Vitamin B
(3) Vitamin C
(4) Omega 3

గోల్డెన్ రైస్ అనేది జన్యుపరంగా మార్పు చెందిన మొక్క, ఇక్కడ చేర్చబడిన జన్యువు ఈ క్రింది వాటిలో దేని యొక్క బయోసింథసిస్ కోసం ఉద్దేశించబడింది ?

(1) విటమిన్ ఎ
(2) విటమిన్ బి
(3) విటమిన్ సి
(4) ఒమేగా 3

26. Who among the following is considered as the 'father of Artificial Intelligence' ?

(1) Charles Babbage
(2) Lee De Forest
(3) John McCarthy
(4) J. P. Eckert

కింది వారిలో ఎవరిని కృత్రిమ మేధస్సు పితామహుడుగా పరిగణిస్తారు ?

(1) చార్లెస్ బాబేజ్
(2) లీ డే ఫారెస్ట్
(3) జాన్ మెక్‌కార్తీ
(4) జె.పి. ఎకెర్ట్

27. The standard length of the MAC address is
(1) 8 bits (2) 16 bits (3) 32 bits (4) 48 bits
MAC చిరునామా యొక్క ప్రామాణిక పొడవు
(1) 8 బిట్స్ (2) 16 బిట్స్ (3) 32 బిట్స్ (4) 48 బిట్స్

28. List prepared by International Union for Conservation of Nature and Natural Resources for endangered species is classified as
(1) Brown list (2) White list (3) Red list (4) Black list
అంతరించిపోతున్న జాతుల కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్ తయారుచేసిన జాబితాను ఇలా వర్గీకరించారు.
(1) బ్రౌన్ లిస్ట్ (2) వైట్ లిస్ట్ (3) రెడ్ లిస్ట్ (4) బ్లాక్ లిస్ట్

29. Hydraulic Brakes work on which principle ?
(1) Archimedes principle (2) Pascal's principle
(3) Newton's laws (4) Casini's laws
హైడ్రాలిక్ బ్రేక్‌లు ఏ సూత్రంపై పని చేస్తాయి ?
(1) ఆర్కిమెడిస్ సూత్రం (2) పాస్కల్ సూత్రం
(3) న్యూటన్ నియమాలు (4) కాసిని నియమాలు

30. Which of the following is not an operating system ?
(1) Oracle (2) Windows (3) Linux (4) DOS
కింది వాటిలో ఏది ఆపరేటింగ్ సిస్టమ్ కాదు ?
(1) ఒరాకిల్ (2) విండోస్ (3) లైనక్స్ (4) డాస్ (DOS)

31. Gautama Buddha preached his first Sermon at
(1) Ujjain (2) Kosala
(3) Mathura (4) Saranath, near Varanasi
గౌతమ బుద్ధుడు మొదటి మతోపన్యాసమును __________ ప్రదేశమున ఉపదేశించెను.
(1) ఉజ్జైన్ (2) కోసల
(3) మథుర (4) సారానాథ్, వారణాసి దగ్గర

32. The official language of the Satavahanas was
(1) Sanskrit (2) Prakrit (3) Pali (4) Aramic
శాతవాహనుల అధికారిక భాష
(1) సంస్కృతము (2) ప్రాకృతము (3) పాళి (4) అరమిక్

33. Who built the Seven Ratha Temples at Mahabalipuram in 7th Century A.D. ?

(1) Simhavarman
(2) Pulakesin II
(3) Narasimhavarman
(4) Mayuravarman

క్రీ॥శ॥ ఏడవ శతాబ్దిలో మహాబలిపురమున ఏడు రథముల ఆలయాలను ఎవరు నిర్మించారు ?

(1) సింహవర్మన్
(2) రెండవ పులకేశి
(3) నరసింహవర్మన్
(4) మయూరవర్మన్

34. The philosophy that Charvakas propounded is known as_________.

(1) Mimamsa
(2) Lokayata
(3) Panchayatana
(4) Upasaka

చార్వాకులు ప్రతిపాదించిన తత్వశాస్త్రమును _________ అందురు.

(1) మీమాంశ
(2) లోకాయత
(3) పంచాయతన
(4) ఉపాసక

35. Who authored 'Prataparudra Yashobhushanam' ?

(1) Ambadeva
(2) Sarangadhara
(3) Vidyanatha
(4) Rudradeva

ప్రతాపరుద్ర యశోభూషణం రచయిత ఎవరు ?

(1) అంబదేవ
(2) సారంగధర
(3) విద్యానాథ
(4) రుద్రదేవ

36. Hazara Ramaswamy temple was built by_________.

(1) Venkata Rao
(2) Sri Ranga
(3) Lingama Nayaka
(4) Srikrishnadevaraya

హజార రామస్వామి దేవాలయమును _________ రాజు నిర్మించెను.

(1) వెంకట రావు
(2) శ్రీ రంగ
(3) లింగమ నాయక
(4) శ్రీకృష్ణదేవరాయ

37. Mira Bai belonged to the Royal family of_________.

(1) Odisha
(2) Rajasthan
(3) Bihar
(4) Maharastra

మీరాబాయి _________ రాజవంశమునకు చెందినది.

(1) ఒడిస్సా
(2) రాజస్థాన్
(3) బీహార్
(4) మహారాష్ట్ర

38. "Rao Bahadur" title was conferred on Veeresalingam by the Government for his Social Reform work in the year _________.

(1) 1893
(2) 1898
(3) 1905
(4) 1908

_________ సంవత్సరమున సంఘ సంస్కరణలకు వీరేశలింగమును "రావ్ బహదూర్" అను బిరుదుతో సత్కరించింది.

(1) 1893
(2) 1898
(3) 1905
(4) 1908

39. The first Telugu Journal published from Bellary was ________.

(1) Rasikollasini
(2) Satyadoota
(3) Deshabhimani
(4) Krishna Patrika

________ అను మొదటి తెలుగు జర్నల్‌ను బళ్ళారి నుండి ప్రచురించింది.

(1) రశికోల్లాశిని
(2) సత్యదూత
(3) దేశాభిమాని
(4) కృష్ణా పత్రిక

40. States Reorganization Commission was set up in 1953 under the Chairmanship of ________.

(1) J. N. Choudhary
(2) Rajaji
(3) Jogaiah
(4) Saiyid Fazl Ali

క్రీ॥శ॥ 1953 వ సంవత్సరమున రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ ________ సారథ్యమున ఏర్పాటు చేసిరి.

(1) జె. యస్ చౌదరి
(2) రాజాజి
(3) జోగయ్య
(4) సయీద్ ఫజల్ అలీ

41. The founder of Arya Samaj was ________.

(1) Ranade
(2) Swami Dayanand
(3) Bhandarkar
(4) Kesab Chandra Sen

ఆర్య సమాజ స్థాపకుడు

(1) రనడే
(2) స్వామి దయానంద్
(3) భండార్కర్
(4) కేశబ్ చంద్ర సేన్

42. Which Buddhist site in Andhra Pradesh is known for rock-cut caves, stupas and monastic remains ?

(1) Amaravathi
(2) Bojjannakonda
(3) Kolanupaka
(4) Salihundam

ఆంధ్రప్రదేశ్‌లోని ఏ బౌద్ధ ప్రదేశం రాతి గుహలు, స్థూపాలు మరియు సన్యాసుల అవశేషాలను కలిగి ఉన్నది ?

(1) అమరావతి
(2) బొజ్జన్న కొండ
(3) కొలనుపాక
(4) సాలిహుండం

43. In which district of Andhra Pradesh, the place Yanam, a part of Puducherry Union Territory is located ?

(1) West Godavari
(2) East Godavari
(3) Visakhapatnam
(4) SPSR Nellore

పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి చెందిన 'యానాం' అనే ప్రదేశం ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఉంది ?

(1) పశ్చిమ గోదావరి
(2) తూర్పు గోదావరి
(3) విశాఖపట్నం
(4) శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

**44.** Which of the following political party was established by Dr. B. R. Ambedkar ?

(1) Swaraj Party
(2) Peoples Socialist Party
(3) Depressed classes party
(4) Republican Party of India

డా. బి.ఆర్. అంబేద్కర్ స్థాపించిన రాజకీయ పార్టీ కింది వాటిలో ఏది ?

(1) స్వరాజ్ పార్టీ
(2) పీపుల్స్ సోషలిస్ట్ పార్టీ
(3) డిప్రెస్డ్ క్లాసెస్ పార్టీ
(4) రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా

**45.** Who is the author of the book "India Divided" which provides a primary account of partition of India ?

(1) B. R. Ambedkar
(2) Jawaharlal Nehru
(3) Babu Rajendra Prasad
(4) Moulana Abul Kalam Azad

భారతదేశ విభజన గురించి ప్రాథమిక వృత్తాంతాన్ని అందించే "ఇండియా డివైడెడ్" అనే పుస్తక రచయిత ఎవరు ?

(1) బి. ఆర్. అంబేద్కర్
(2) జవహర్‌లాల్ నెహ్రూ
(3) బాబు రాజేంద్ర ప్రసాద్
(4) మౌలానా అబుల్ కలామ్ అజాద్

**46.** The boundary line between China and India is called as

(1) The MacMahon Line
(2) The Redcliff Line
(3) The Gulf of Mannar
(4) The Indira Point

భారత్ చైనాల మధ్య ఉన్న సరిహద్దు రేఖను ఈ విధముగా పిలుస్తారు.

(1) మెక్ మోహన్ రేఖ
(2) రెడ్‌క్లిఫ్ రేఖ
(3) గల్ఫ్ ఆఫ్ మన్నార్
(4) ఇందిరా పాయింట్

**47.** Which of the following is the highest waterfall in India ?

(1) Dudhsagar Falls
(2) Sivasamudra Falls
(3) Hundru Falls
(4) Kunchikal Falls

ఈ క్రింది వాటిలో భారతదేశములో ఉన్న అతి ఎత్తైన జలపాతం ఏది ?

(1) ధూద్ సాగర్ జలపాతం
(2) శివసముద్ర జలపాతం
(3) హుంద్రూ జలపాతం
(4) కుంచికల్ జలపాతం

**48.** In which district of Andhra Pradesh 'Anantaraja Sagar Tank' is located ?

(1) Ananthapuramu
(2) NTR District
(3) YSR Kadapa
(4) Tirupati

'అనంతరాజ సాగర్ చెరువు' ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఉంది ?

(1) అనంతపురము
(2) ఎన్.టి.ఆర్. జిల్లా
(3) YSR కడప
(4) తిరుపతి

49. Which of the following State/Union Territory of India has Tidal forests ?

(1) Tamil Nadu
(2) Odisha
(3) Andaman and Nicobar Islands
(4) Lakshadweep

భారతదేశంలోని ఈ క్రింది ఏ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతము మడ అడవులను కలిగి ఉంది ?

(1) తమిళనాడు
(2) ఒడిస్సా
(3) అండమాన్ మరియు నికోబార్ అడవులు
(4) లక్షద్వీప్

50. The expansion of Indian Territory from Vindhya Mountains to the Krishna River was called as________.

(1) Brahmavarta
(2) Dakshinapath
(3) Madhyapath
(4) Purvapath

వింధ్య పర్వతము నుండి కృష్ణా నది వరకు విస్తరించిన భారత భూభాగమును ఈ విధముగా పిలిచేవారు

(1) బ్రహ్మ వర్త
(2) దక్షిణాపత్
(3) మధ్యపత్
(4) పూర్వపత్

51. In which State of South India 'Jhumming Cultivation' is practicing ?

(1) Tamil Nadu
(2) Kerala
(3) Karnataka
(4) Andhra Pradesh

దక్షిణ భారతదేశంలోని ఏ రాష్ట్రములో 'ఝుమింగ్ వ్యవసాయం' సాగు చేయబడుతుంది ?

(1) తమిళనాడు
(2) కేరళ
(3) కర్ణాటక
(4) ఆంధ్రప్రదేశ్

52. Who are the Aboriginal Tribes of Andhra Pradesh ?

(1) Chenchus (2) Santhals (3) Mundas (4) Bhils

ఆంధ్రప్రదేశ్ యొక్క ఆదివాసి తెగ వారు ఎవరు ?

(1) చెంచులు (2) సంతాలులు (3) ముండాలు (4) భిల్లులు

53. Which is the largest tributary of the River Indus ?

(1) Chenab (2) Ravi (3) Beas (4) Sutlej

సింధూనది యొక్క అతిపెద్ద ఉపనది ఏది ?

(1) చినాబ్ (2) రావి (3) బియాస్ (4) సట్లెజ్

54. Which of the following is a Lagoon lake ?

(1) Chilaka (2) Kolleru (3) Wular (4) Dal lake

ఈ క్రింది వాటిలో లాగూన్ (Lagoon) సరస్సు ఏది ?

(1) చిలక (2) కొల్లేరు (3) ఊలర్ (4) దాల్ లేక్

55. Which State of the following is having lignite reserves along with Tamil Nadu State ?

(1) Andhra Pradesh (2) Odisha
(3) Madhya Pradesh (4) Rajasthan

తమిళనాడు రాష్ట్రముతో పాటు ఈ క్రింది ఏ రాష్ట్రము లిగ్నైట్ నిల్వలను కలిగి ఉంది ?

(1) ఆంధ్రప్రదేశ్ (2) ఒడిస్సా
(3) మధ్యప్రదేశ్ (4) రాజస్థాన్

56. According to the Ministry of Ports, Shipping and Waterways, Govt. of India, 2025, the length of coastline of Andhra Pradesh is recalculated as

(1) 1068.69 km (2) 1053.07 km (3) 1020.01 km (4) 1011.50 km

ఓడరేవులు, నౌకాయానం మరియు జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం 2025, ప్రకారం, ఆంధ్రప్రదేశ్ తీర రేఖ పొడవు పునఃగణన తరువాత ఎంతగా చెప్పబడినది ?

(1) 1068.69 కి.మీ. (2) 1053.07 కి.మీ. (3) 1020.01 కి.మీ. (4) 1011.50 కి.మీ.

57. Which of the following are pairs of tributaries belonging to River Godavari ?

(1) Indravathi and Sabari (2) Pranahitha and Ghataprabha
(3) Maneru and Paleru (4) Manjeera and Bheema

క్రింద ఇవ్వబడిన ఉపనదుల జతలలో, గోదావరి నది ఉపనదులు ఏవి ?

(1) ఇంద్రావతి మరియు శబరి (2) ప్రాణహిత మరియు ఘటప్రభ
(3) మానేరు మరియు పాలేరు (4) మంజీర మరియు భీమా

58. Which of the following pairs of mountain passes belong to Sahyadris ?

(1) Darlaghat and Palghat (2) Ghepanghat and Deorighat
(3) Bhorghat and Thalghat (4) Bhararighat and Bagaghat

క్రింద ఇవ్వబడిన పర్వత కనుమలలో, సహ్యాద్రి పర్వతాలకు సంబంధించినవి ఏవి ?

(1) దర్లాఘాట్ మరియు పాల్ఘాట్ (2) ఘేపన్‌ఘాట్ మరియు దియోరిఘాట్
(3) బోర్‌ఘాట్ మరియు థాల్‌ఘాట్ (4) భరారిఘాట్ మరియు బాగాఘాట్

59. Bharatmala Pariyojana Project is related to

(1) Oil exploration (2) Industrial development
(3) Road connectivity (4) Border security

భారత్‌మాల పరియోజన ప్రాజెక్ట్ దేనికి సంబంధించినది ?

(1) చమురు అన్వేషణ (2) పరిశ్రమల అభివృద్ధి
(3) రహదారి అనుసంధానం (4) సరిహద్దు భద్రత

60. Which of the following medium irrigation project is built across Pillaperu or Pillayeru is SPSR Nellore district ?

(1) Konam project
(2) V. R. Swamy project
(3) Gandipalem project
(4) Vattigadda project

నెల్లూరు జిల్లాలోని, పిల్లాపేరు లేక పిల్లయేరు మీద నిర్మించిన మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టు ఏది ?

(1) కోనం ప్రాజెక్టు
(2) వి. ఆర్. స్వామి ప్రాజెక్టు
(3) గండిపాళెం ప్రాజెక్టు
(4) వట్టిగడ్డ ప్రాజెక్టు

61. Why is democracy considered essential for a country's development ?

(1) It promotes authoritarian rule
(2) It encourages citizen participation and accountability
(3) It suppresses individual freedom
(4) It ignores transparency

ఒక దేశ అభివృద్ధికి ప్రజాస్వామ్యం ఎందుకు అవసరమని భావిస్తారు ?

(1) అది నిరంకుశ పాలనను ప్రోత్సహించును
(2) ఇది పౌరుల భాగస్వామ్యాన్ని మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించును
(3) ఇది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను అణచి వేయును
(4) ఇది పారదర్శకతను విస్మరిస్తుంది

62. Why can't a joint sitting of the Indian Parliament be convened for money bills ?

(1) Because money bills are introduced in the Rajya Sabha
(2) Because the Lok Sabha has over riding powers over money bills
(3) Because the Rajya Sabha has equal powers over money bills
(4) Because money bills don't require approval from both houses

ద్రవ్య బిల్లుల కోసం భారత పార్లమెంటు సంయుక్త సమావేశాన్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదు ?

(1) ఎందుకంటే ద్రవ్య బిల్లును రాజ్యసభలో ప్రవేశపెడతారు
(2) ఎందుకంటే లోక్‌సభ ద్రవ్య బిల్లులపై అతీతమైన అధికారాలు కలిగి ఉన్నది
(3) ఎందుకనగా రాజ్యసభకు ద్రవ్యబిల్లులపై సమాన అధికారాలు ఉన్నాయి
(4) ఎందుకనగా ద్రవ్యబిల్లులకు రెండు సభల ఆమోదం అవసరం లేదు

63. Why is the six month time limit important for the Indian Parliament ?
(1) To ensure that the Government can pass laws without opposition
(2) To reduce the number of Parliamentary sessions
(3) To give the President of India more powers
(4) To hold the Government accountable and ensure legislative business

భారత పార్లమెంటుకు ఆరు నెలల కాలపరిమితి ఎందుకు ముఖ్యమైనది ?
(1) ప్రభుత్వం వ్యతిరేకత లేకుండా చట్టాలను ఆమోదించగలదని నిర్ధారించుకోవడానికి
(2) పార్లమెంటు సమావేశాల సంఖ్యను తగ్గించడం
(3) భారత రాష్ట్రపతికి మరిన్ని అధికారాలను కల్పించడం
(4) ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడం మరియు చట్టపరమైన వ్యవహారాలను నిర్వహించడం

64. What Constitutional Amendment Act allows the same person to be appointed as Governor of two or more States ?
(1) 1st Constitutional Amendment Act, 1951
(2) 7th Constitutional Amendment Act, 1956
(3) 42nd Constitutional Amendment Act, 1976
(4) 73rd Constitutional Amendment Act, 1992

ఒకే వ్యక్తిని రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా నియమించడానికి అనుమతించే రాజ్యాంగ సవరణ చట్టం ఏది ?
(1) మొదటి రాజ్యాంగ సవరణ చట్టం, 1951
(2) ఏడవ రాజ్యాంగ సవరణ చట్టం, 1956
(3) నలభై రెండవ రాజ్యాంగ సవరణ చట్టం, 1976
(4) డెబ్బై మూడవ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

65. What is expected from the Speaker of the Lok Sabha when a no-confidence motion is moved against the government ?
(1) The Speaker automatically allows the motion to be debated in the house
(2) The Speaker resign from the office
(3) The Speaker dissolves the Lok Sabha
(4) The Speaker has discretion power to admit or reject the motion

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు లోక్‌సభ సభాపతి నుండి ఏమి ఆశించబడుతుంది ?
(1) సభలో తీర్మానాన్ని చర్చించడానికి సభాపతి స్వయం చాలకంగా అనుమతిస్తారు
(2) సభాపతి పదవికి రాజీనామా చేస్తారు
(3) సభాపతి లోక్‌సభను రద్దు చేస్తారు
(4) ప్రతిపాదనను అంగీకరించే లేదా తిరస్కరించే అధికారం సభాపతికి ఉంటుంది

66. What is the term for the time after Question Hour in the Parliament when members raise questions on different issues without prior notice ?

(1) Zero hour
(2) Adjournment motion
(3) Short duration discussions
(4) Calling attention motion

పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభ్యులు ముందస్తు నోటీసు లేకుండా వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించే సమయాన్ని ఏమని పిలుస్తారు ?

(1) శూన్య గంట (Zero hour)
(2) వాయిదా తీర్మానం
(3) స్వల్పకాలిక చర్చ
(4) సావధాన తీర్మానం

67. "Social Security And Social Insurance" is a subject included in which List ?

(1) State List
(2) Union List
(3) Concurrent List
(4) Residuary Powers

"సామాజిక భద్రత మరియు సామాజిక భీమా" అనేవి ఏ జాబితాలో చేర్చబడింది ?

(1) రాష్ట్ర జాబితా
(2) కేంద్ర జాబితా
(3) ఉమ్మడి జాబితా
(4) అవశిష్టాధికారాలు

68. What is the role of technology in e-governance ?

(1) To replace human interaction entirely
(2) To enhance citizen engagement and improve service delivery
(3) To reduce government expenditure
(4) To increase government control

ఈ-గవర్నెన్స్‌లో సాంకేతికత పాత్ర ఏమిటి ?

(1) మానవ పరస్పర చర్యను పూర్తిగా భర్తీ చేయడానికి
(2) పౌరుల ఒడంబడికను పెంపొందించడానికి మరియు సేవలను బట్వాడా మెరుగుపరచడానికి
(3) ప్రభుత్వ ఖర్చును తగ్గించడానికి
(4) ప్రభుత్వ నియంత్రణను పెంచడానికి

69. What are the primary goals of India's economic reforms ?

(1) To reduce foreign investment
(2) To enhance tariffs and reduce government expenditure
(3) To nationalize key industries
(4) To boost economic growth, improve governance and enhance people's participation

భారతదేశ ఆర్థిక సంస్కరణల ప్రాథమిక లక్ష్యాలు ఏమిటి ?

(1) విదేశీ పెట్టుబడులను తగ్గించడం
(2) సుంకాలను పెంచడం మరియు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుట
(3) ముఖ్యమైన పరిశ్రమలను జాతీయకరణ చేయుట
(4) ఆర్థిక వృద్ధిని పెంచడానికి, పాలనను మెరుగుపరచడానికి మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం

70. What majority is required in the Rajya Sabha to pass a resolutions under Article 249 ?

(1) Simple majority

(2) Absolute majority

(3) Two-thirds majority

(4) Three-fourths majority

అధికరణం 249 కింద రాజ్యసభలో తీర్మానాలను ఆమోదించడానికి ఎంత మెజారిటీ అవసరం ?

(1) సాధారణ మెజారిటీ

(2) సంపూర్ణ మెజారిటీ

(3) మూడింట రెండు వంతుల మెజారిటీ

(4) నాల్గింట మూడు వంతుల మెజారిటీ

71. When is a Chief Minister not eligible to vote in the Presidential elections ?

(1) If he/she is a member of the lower house of the State legislative

(2) If he/she is a member of the legislative council of the State legislative

(3) If he/she is an acting Chief Minister

(4) If he/she is yet to prove their majority on the floor of the lower house

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ పరిస్థితులలో రాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హులు కారు ?

(1) వారు రాష్ట్ర శాసనసభ దిగువ సభలో సభ్యులైతే

(2) వారు రాష్ట్ర శాసనమండలి సభ్యులైతే

(3) వారు తాత్కాలిక ముఖ్యమంత్రి అయితే

(4) వారు దిగువ సభలో మెజారిటీని నిరూపించుకోనట్లయితే

72. What happens to pending bills when a Parliamentary session is adjourned sine die ?

(1) They lapse and cannot be taken up in the next session

(2) They are sent back to the lower house for reconsideration

(3) They are automatically passed into law

